కలెక్టరేట్‌లో కార్తీక వనభోజనాలు

ముఖ్య అతిథులుగా కలెక్టర్, అదనపు కలెక్టర్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 25, ప్రభాతవార్త : సంగారెడ్డి కలెక్టర్‌లోని ఫ్రీడమ్ పార్కులో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. డిఆర్డిఏ పిడి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్ లు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి కార్తీక వనభోజనాలలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పాల్గొని భోజనం చేశారు. ఉద్యోగులలో స్నేహభావం పెంపొందడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు

గురుకుల విద్యార్థులు ఎంపిక

నర్సాపూర్, నవంబరు 25 ప్రభాతవార్త : నర్సాపూర్‌లోని స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయి తెలిపారు. 9వ తెలంగాణ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌లో నర్సాపూర్ గురుకుల విద్యార్థులు సత్తా చాటా రని తెలిపారు. ఈనెల 23 ,24 రెండు రోజులు మెదక్ మాసాయిపేట్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పాల్గొని గురుకుల విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచారన్నారు. ఈ మేరకు గురుకుల విద్యార్థులైన క్రీడాకారులు రాహుల్, శ్రీరామ్, విజయ్, సంతోష్ జాతీయ స్థాయికి ఎంపికైన వారిని ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాయి, రవి, వైస్ ప్రిన్సిపల్ కిషోర్, పిడి లక్ష్మణ్, పిఈటి రాజు, లింగం, ఉపాధ్యాయుల బృందం క్రీడాకారులను అభినందించారు.

ప్రజావాణిలో పిర్యాదు స్వీకరిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 25, ప్రభాతవార్త : ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజరాణి, సంగారెడ్డి ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 25 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫెరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆర్జీదారుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 34 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ధరణి-16, పెన్షన్‌లు-3, ఉపాధి-2, ఇతర సమస్యలు-13 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు రోజు రోజుకూ విశ్వాసం పెరుగుతుందని.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలకు అధికారులపై నమ్మకం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్వో నాగరాజమ్మ, డిఆర్‌డిఏ పిడి జయదేవ్ అర్యా, వివిధశాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దర్గా రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలి

మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, నవంబరు 25 ప్రభాతవార్త: పట్టణంలోని శంబుల్ షాహిద్ దర్గా పీర్లగుట్ట పైన నడుస్తున్న రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ పీర్లగుట్ట పైకి వెళ్లి పరిశీలించారు. సోమవారం పీర్ల గుట్ట పైకి వెళ్లి అక్కడ రోడ్డు పనులను పరిశీలించారు. వచ్చే నెలలో షంబుల్ షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఉన్నందున రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఈ దర్గా ఉర్సు ఉత్సవాలు జరుగుతున్నందున గుట్టపైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గుంతలను మొరంతో పూడ్చివేయుట. రెండువైపులా రోడ్డు ఉండే విధంగా పనులను ప్రారంభించినట్లు తెలిపారు. వెంటనే పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురు స్వామి అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నైముద్దీన్, వార్డ్ కౌన్సిలర్ ఇస్రాత్ సిద్దిక, నాయకులు దావూద్, సాగర్, యూనిస్ ఖాన్, మేనేజర్ మధుసూదన్, వార్డ్ ఆఫీసర్ రాములు, రాజు, సురేష్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సల్ల మురళి, సబ్ ఇంజనీర్ భూపాల్, ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో వేగం పెంచాలి

హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధప్రకాష్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 25 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టును హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ పరిశీలించారు. సోమవారం హవేలి ఘనపూర్ మండలం లింగసాన్‌పల్లి గ్రామంలో, నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లాలోని హవేలి ఘనపూర్ మండలం లింగసాన్‌పల్లి, నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు. లింగసాన్‌పల్లి గ్రామం, నర్సాపూర్ మున్సిపాలిటీలోని 5వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగం పెంచాలని, తెలంగాణలో ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈపీఆర్ నర్సింలు, ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, తాహశీల్దార్ సింధు రేణుక, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, కలెక్టర్ రాహుల్‌రాజ్

అన్నారంల నిబంధనలు అతిక్రమించి నడుస్తున్న హాస్పిటల్‌ను అధికారులు సీజ్‌చేసిన దృశ్యం

'వార్త'కు స్పందన

ప్రైవేట్ ఆసుపత్రిలపై కొరడా ఝుళిపించిన వైద్యాధికారులు

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 25 ప్రభాతవార్త : సోమవారం 'వార్త'లో వచ్చిన "ఆర్ఎంపీ డాక్టర్ల ఆగడాలు" శీర్షికపై జిల్లా అధికారులు స్పందించి సోమవారం మండల పరిధిలోని పలు ప్రైవేట్ హాస్పిటళ్లపై కొరఢా ఝుళిపించారు. వారం క్రితం సీజ్‌చేసిన ప్రైవేట్ హాస్పిటళ్లలో మళ్లీ తనిఖీలు చేయగా యథేచ్ఛగా ఇష్టారాజ్యాంగ వైద్యం చేస్తూ అధికారులకు పట్టుబడ్డారు. మండల పరిధిలోని అన్నారంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బీబీఎల్ ఆసుపత్రిలో బెడ్‌పై సెలైన్ ఎక్కిస్తున్న రోగిని అధికారులు చూసి అవాక్కయ్యారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం పలు ప్రైవేట్ హాస్పిటళ్లను సీజ్ చేసినట్లు మండల వైద్యాధికారి మధుకర్, ఎంపీహెచ్‌వో శ్రీనివాసరావులు తెలిపారు. ఎవరైనా నిబంధనలకు అతిక్రమించి హాస్పటళ్లు తెరిచి వైద్యం చేసినట్లయితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

గాయత్రి దేవి, జిల్లా వైద్యాధికారి

నిబంధనలు అతిక్రమించి ఆసుపత్రులను నిర్వహిస్తే సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించాలి. నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయలి

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు రామచంద్రం

నర్సాపూర్, నవంబరు 25 ప్రభాతవార్త: డిసెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు రామచంద్రం అన్నారు సోమవారం నర్సాపూర్లో ఆయన మాట్లాడుతూ మాలల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు మా లలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని కోసమై వచ్చే డిసెంబర్ నెల ఒకటో తేదీన మాలల సింహ గర్జన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ మాలల సింహగర్జన కార్యక్రమానికి ఉద్యోగులు విద్యార్థులు కర్షకులు కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మాలల ఐక్యతను చాటుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెరుకు రామచందర్ కోరారు ఈ కార్యక్రమంలో బబ్బురి కృష్ణ కళాకార్ కృష్ణ కుమార్ మల్లేశం మైసయ్య వెంకట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న హరీష్‌రావు

అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులకు సోయి లేదా

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్న రద్దు చేసిన పనులు ఇవ్వకున్న వదిలిపెట్టే ప్రసక్తి లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం 104 మంది లబ్ధిదారులకు రూ.25 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కొట్లాడుతూ.. అవసరం అయితే కోర్టుకు సైతం వెళ్తానన్నారు. సిద్దిపేట అభివృద్ధి, ప్రజల కోసం ఏ పోరాటానికైన సిద్ధమేనని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం అభివృద్ధిని చూసి ఓర్వలేకపోయారు.. నేడు నిధులకు మోకాలు అడ్డుపెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు సోయి లేదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో సిద్దిపేటకు గోదావరి జలాలు, రైలు, సుడాను ఏర్పాటు చేసి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపామన్నారు. నియోజకవర్గానికి మంజూరైన నిధులను రద్దు చేస్తున్నారని వాపోయారు. రూ. 200 కోట్ల రోడ్డు పనులు రద్దు చేసి మంత్రి సీతక్క ములుగుకు తీసుకుపోయిందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రజల ఆరోగ్యం కోసం వెయ్యి పడకల అసుపత్రి మంజూరు చేస్తే పనులు అర్ధంతరంగా అపారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు వైద్యరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. రూ.24 కోట్ల క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేస్తే దానిని సైతం రద్దు చేసి హైదారాబాద్ గాంధీకి తరలించారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా॥ యాదవరెడ్డి, నాయకులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాధాకృష్ణశర్మ, ఒగ్గు బాలకృష్ణయాదవ్, ఇట్టమైన శ్రీనివాస్ ముదిరాజ్, మోయిజ్ పాల్గొన్నారు.

వెన్నెల గద్దర్‌ను కలిసిన మండల నాయకులు

చిన్నశంకరంపేట, నవంబరు 25 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథిగా ప్రమాణస్వీకారం చేసిన వెన్నెల గద్దర్‌ను కాంగ్రెస్ నాయకులు భాగ్యనగరంలోని చిత్రమహి స్టెట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిర్జాపల్లి మాజీ సర్పంచి పోతరాజు జనార్ధన్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు శంభుని రాజ్ కుమార్‌గౌడ్, నాయకులు మోహన్‌నాయక్, వెంకటేషం, మహేష్ పాల్గొన్నారు.

వెన్నెల గద్దర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో ఆ నలుగురే..

మంత్రుల ఆశీస్సుల కోసం హైదారాబాద్ చుట్టూ చక్కర్లు.. ఐదుగురిలో చైర్మన్ పదవి వరించేది ఎవరినో..!

చిన్నకోడూరు, నవంబరు 25, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంగ్రెస్ పార్టీకి పదేళ్లుగా అధికారంలో లేకపోవడంతో గ్రామాల్లో సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు పదవులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఏడాది క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో గ్రామగ్రామాన నాయకులు, కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీని సర్వశక్తులు ఒడ్డి అధికారంలోకి తీసుకవచ్చారు. 35 ఏళ్లుగా సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే లేకపోవడంతో కార్యకర్తలు, నాయకుల్లో నిరాశే మిలిగిపోతుంది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో వారిలో ఆశలు చిగురించాయి. చిన్నకోడూరు మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అశిస్తున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని జనరల్‌కు కేటాయించడంతో ఆశావాహుల సంఖ్య మరింతగా పెరిగిపోయింది. నారాయణరావుపేటమండలం గుర్రాలగొంది గ్రామానికి చెందిన విద్యావంతులు, ఉపాధ్యాయుడిగా పని చేసి పార్టీలో చేరిన మంద పాండు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. జ్యోతి స్వచ్ఛంద సంస్థను స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి కృషిచేస్తున్నారు. నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సహకారంతో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ ఆశీస్సులతో చైర్మన్ పదవి దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్ సైతం మార్కెట్ కమిటీ చైర్మన్ దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. నాగరాజు యాదవ్ 15 ఏళ్ల నుంచి కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవచేస్తూ వస్తున్నారు. అధికారంలో లేకున్నా భయపడకుండా కాంగ్రెస్‌పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిలకు నమ్మిన బంటుగా గుర్తింపు ఉంది. దామోదర, జగ్గారెడ్డిల ఆశీస్సులతో ఎట్టి పరిస్థితుల్లో చైర్మన్ పదవి చేజారిపోకుండా దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. విఠలాపూర్ గ్రామానికి చెందిన పుచ్చకాయల సత్యనారాయణరెడ్డి సైతం చైర్మన్ పదవిని అశిస్తున్నట్లు తెలుస్తుంది. సర్పంచ్, ఎంపిటిసిగా పనిచేయడం, 10 ఏళ్లపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేసిన అనుభవం ఉంది. అలాగే చర్లఅంకిరెడ్డిపల్లికి చెందిన సీనియర్ నాయకులు కొండం శ్రీనివాస్‌రెడ్డి చైర్మన్‌పదవిని అశిస్తున్నారు. 20 ఏళ్లగా పార్టీలోనే పనిచేస్తు వస్తు న్నారు. ప్రస్తుతం జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. అలాగే మరో నాయకుడు అజ్జు యాదవ్ సైతం చైర్మన్ పదవిని అశిస్తున్నారు. చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో అన్న అంశం సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

మీసం నాగరాజుయాదవ్ | మంద పాండు | సత్యనారాయణరెడ్డి | కొండం శ్రీనివాస్‌రెడ్డి

ఘటన వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

కలెక్టరేట్‌లో షార్ట్‌సర్క్యూట్

కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి బ్యూరో నవంబరు 25, ప్రభాతవార్త : కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సిపిఓ కార్యాలయంలో సోమవారం జరిగిన షార్ట్ సర్క్యూట్ ఘటనపై, విచారణకు ట్రాన్సుకో, అగ్నిమాపక శాఖల అధికారలకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. కలెక్టరేట్‌లోని అన్ని శాఖల కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో ఉన్న సిపిఓ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరిగిన కార్యలయంను కలెక్టర్ సందర్శించారు. ఘటనకు సంబందించిన వివరాలు సంబంధిత శాఖ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు వివరించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్రాన్సుకో, అగ్నిమాపక శాఖలను ఆదేశించారు. ఘటనకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి, షార్ట్‌సర్క్యూట్ వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని ట్రాన్స్కో, అగ్నిమాపక శాఖ కు సూచించారు. కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలని ఇలాంటి సంఘటనలు కలెక్టరేట్లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రభుత్వ హాస్టళ్లలో సమస్యలు పట్టించుకోవాలి

ప్రజావాణిలో వినతిపత్రం అందజేస్తున్న డిబిఎఫ్ నాయకులు

గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త): జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గురుకుల, కెజిబివి, సంక్షేమ హాస్టళ్ళు, తదితర హాస్టళ్ళలో సమస్యలను పరిష్కరించాలని సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌కు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణుతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ తదితర పేద వర్గాలకు చెందిన పిల్లలు చదువుకుంటున్న హాస్టళ్ళలో సమస్యలు అధికంగా ఉన్నాయని, హాస్టళ్లలో, విద్యాలయాల్లో కనీస సదుపాయాలు కరువై విద్యార్థులు నరకయాతన పడుతున్నారన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో టీచర్లు, వార్డెన్లు, ప్రైవేట్ కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యంగా మారిందన్నారు. వాంకిడి గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్, పాముకాటుకు గురవుతున్న పిల్లలు వరుస సంఘటనలు చూస్తే అర్థమవుతుందన్నారు. గజ్వేల్ ఎస్టీ హాస్టల్‌లో కిటికీలకు దోమతెరలు లేక, బాత్రూమ్ డోర్లు సరిగ్గా లేక పందులు, కుక్కలు, పాములు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి హాస్టళ్లలో వసతులు మెరుగుపరిచి నాణ్యమైన విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు జిల్లాలో ఉన్న హాస్టళ్ల పరిస్థితిని వివరించారు.

పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వండి

-ఉద్యాన విశ్వవిద్యాలయం విసి దండ రాజిరెడ్డి

మాట్లాడుతున్న ఉద్యాన విశ్వవిద్యాలయ విసి దండ రాజిరెడ్డి

ములుగు, నవంబరు 25 (ప్రభాతవార్త): యూనివర్సిటీకి పరిశోధనలు వెన్నెముక అని, అందుకే రైతుల గ్రాస్ రూట్ లెవల్ సమస్యలపై శాస్త్రవేత్తలు విస్తృతంగా కృషిచేయాలని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సోమవారం ములుగులోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన ద్వైమాసిక సమావేశంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, అధికారులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రైతులను ఆదుకోవడంలోనే ఉత్తమ సంతృప్తి లభిస్తుందని తెలిపారు. విద్యార్థుల స్టార్టప్‌లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్లు ఉద్యానవన పంటలపై అధునాతన పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. ప్రభావవంతమైన ఫలితాల కోసం శాస్త్రవేత్తలు కూడా బృందంలో పనిచేయాలని సూచించారు. సమావేశంలో యూనివర్సిటీ అధికారులు, అసోసియేట్ డీన్స్ పాల్గొన్నారు.

ఘనంగా శివాలయంలో కుంకుమార్చన.. అభిషేకాలు

నర్సాపూర్, నవంబరు 25 ప్రభాతవార్త:

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ ఆలయంలో మహిళలు శివుడికి అభిషేకంతో పాటు కుంకుమార్చనలు చేశారు ఉదయం నుండే ఆలయంలో అభిషేకాలు, అర్చనలు, మంగళ హారతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన లలిత సహస్రనామం నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు వీరప్ప గురూజీ, రాజకుమార్ స్వామి ఈ పూజా కార్యక్రమాలు సాగాయి. భక్తుల కొరకై ఆలయంలో రంగయ్య సెట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వీరప్ప గురూజీ రాజకుమార్ స్వామి, పరమేశ్వరి మాత, స్వప్న మాత, భక్తులు మహిళా భక్తుల

మండల సముదాయానికి కలెక్టర్‌కు వినతి

మండల సముదాయం గురించి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

చౌటకూరు, నవంబరు 25, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో మండల సముదాయ భవనం ఏర్పాటు చర్యలు తీసుకోవాలని వినతి చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి గ్రామస్థులు వినతి పత్రం అందచేశారు. చౌటకూరు మండలం ఏర్పడి 6 సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి పక్కా భవనాలు నిర్మించలేదని విచారం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో తహసీల్దార్, ఎంఈఓ, మండల పరిషత్ తదితర కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని వినతి చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం

-అతిక్రమిస్తే రెండేళ్ల జైలు

పొగాకు ఉత్పత్తికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్న ఆసుపత్రి వైద్య సిబ్బంది

న్యాల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త: బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్షకు గురవుతారని జిల్లా పొగాకు నియంత్రణ సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో పొగాకు నియంత్రణపై ర్యాలీ నిర్వహించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్ బస్టాండ్ ప్రాంతాల్లో పోగాకు ఉత్పత్తులు వాడకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని చాల్కి చౌరస్తాలోని పలు దుకాణాలలో 18 సంవత్సరాలోపు వారికి పొగాకు వస్తువులు అమ్ముతుండగా పట్టుకుని దుకాణం వారికి కోపట చట్టం 2003 సెక్షన్ 6 బిని అనుసరించి 200 రూపాయల జరిమానా విధించినట్లు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు ధూమపానం సేవించడం, అమ్మడం నిషేధమని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమంలో మెడికల్ అధికారి రూపేన్ చక్రవర్తి, సూపర్‌వైజర్ మల్కాపురం మల్లికార్జున్, చండీ దేవి, శ్రీనివాసు, కిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

చిన్నశంకరంపేట, నవంబరు 25, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి మానవ మనుగడను కాపాడాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేణుమాధవ్, విక్రమ్, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం మహాసభలను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య

పటాన్‌చెరు, నవంబరు 25,ప్రభాతవార్త: సంగారెడ్డిలో మొదటిసారిగా జరగబోతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య పిలుపునిచ్చారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని అస్సాం కార్బన్ కార్మికుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జనవరి 25,26,27,28 తేదీలలో సంగారెడ్డిలో మొదటిసారిగా రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభలకు ఆర్థికంగా సహకరించాలని ఆయన కోరారు. మహాసభలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్నిజిల్లాల నుండి పట్టణాల నుండి నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ సభలో రాబోయే కాలంలో చేయాల్సిన పోరాటాల గురించి, ప్రజల సమస్యల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. కేంద్ర నాయకులు ప్రకాష్ కరత్, బి.వి.రాఘవులు, ప్రముఖులు హాజరవుతున్నారని, జనవరి 25న సంగారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నామని అన్నారు. సిపిఎం మహాసభలకు ఆర్థికంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, కుమార్ గౌడ్, రాజేశ్వర్, జగదీష్, దార్య నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మెరిసిన చిన్నారుల ప్రతిభ.. మురిసిన శిల్పకళా వేదిక

షాద్‌నగర్, నవంబరు2, ప్రభాతవార్త: తమ అభినయంతో చూపరులం దరినీ అలరించి.. తమ డైలాగులతో కరతాళ ధ్వనులను అందుకొని చిన్నారులు మురిపించారు. తమ అద్భుత ప్రతిభతో వీక్షకులను మైమరిపించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని శిల్పారామంలో శిల్పకళా వేదికపై కనిపించిన దృశ్యం ఇది. షాద్‌నగర్ పట్టణానికి చెందిన సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర సాంస్కృతిక సంస్థ ద్వారా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఇక్కడి చిన్నారులు పాల్గొన్నారు. ప్రఖ్యాతి పొందంతో పాటు ప్రభుత్వం నుంచి నంది పురస్కారాన్ని, మాకు స్వాతంత్ర్యం కావాలి నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. కళాకారుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యుడు టీవీ రంగయ్య రచన, దర్శకత్వంతో ఈ నాటిక రూపొందింది. విద్యార్థినులు వర్షిణి, వైష్ణవి, యోగిత, వేదశ్రీ, స్వచిత్ర, యశ్వితి, జోషితలు తమ చక్కని అభినయంతో ఆద్యంతం అలరించారు. ఈ సందర్భంగా సంస్కార భారతి ముఖ్య సలహాదారులు బెజుగం రమేష్, గౌరవ అధ్యక్షులు కె.రంగనాథం, సంస్థ ప్రధాన కార్యదర్శి శివలను ప్రముఖ నాట్య గురు, ఆంధ్ర నాట్య రూపకర్తగా అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన నాట్యాచార్యులు శ్రీకళాకృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఈ అవకాశాన్ని కల్పించిన సంస్కార భారతి రాష్ట్ర బాధ్యుడు కెకెవి శర్మ, బెజుగం శ్రీనివాస్, జమాల్‌పూరి నిరంజన్, ప్రజ్ఞ భారతి, కార్యక్రమానికి సహకరించిన సత్యసాయి హైస్కూల్ నిర్వాహకులకు టివి రంగయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఓంకారేశ్వరాలయంలో ఘనంగా అన్నపూజ..

యాచారం,నవంబరు 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని నందమూరి పరిధిలో ఉన్న ఓంకారేశ్వరాలయంలో దేవాదాయ ధర్మాదాయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఓంకారేశ్వర స్వామి దేవస్థానం ఘనంగా అన్న పూజా కార్యక్రమం సోమవారం చేశారు. గ్రామస్తులు బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కొంగళ్ళజోగిరెడ్డి, గౌతమి విద్యాలయ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, బర్ల శ్రీశైలం సహకారంతో ఘనంగా అన్న పూజా కార్యక్రమం ఆలయ వ్యవస్థాపకులు వెంకటశివకశవన్ లోతు కలిసి నిర్వహించారు. కార్తీకమాసము చివరిసోమవారము పురస్కరించుకొని స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఫలాభిషేకాలు, పుష్పాభిషేకాలు తదనంతరం అన్నాభిషేకము అన్న పూజ నిర్వహించడం జరిగింది. స్వామి వారికి ద్వాదశ హారతులు నాగ హారతి, బిల్వ హారతి, నందిహారతి, సింహహారతి, ఏక హారతి, నుంచి ద్వాదశ హారతులు నక్షత్ర హారతులుతో స్వామి వారికి హారతులు నడుమ భగవాన్ నామస్మరణ సౌందర్యలహరి పారాయణం రుద్రాభిషేకము నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్తులు మేడిపల్లి గ్రామస్తులు యాదగిరి, నంది వనపర్తి గ్రామస్తులు కంబాలపల్లి రామ్ రెడ్డి, మడపతి సిద్ధేశ్వర పంతులు, వన్నవాడ మల్లారెడ్డి, సత్తు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రుద్రమ్మ, ఇతరభక్తులు చేతుల మీదుగా ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. హైదరాబాదు నుంచి వాసవి బృందం మణికంఠ, సునంద బృందంవారిచే కోలాటాలు సౌందర్యలహరి పారాయణం చేశారు. కొత్తపల్లి నుంచి గ్రామస్తులు నందివనపర్తినుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కార్యక్రమాన్ని

పూజ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, జోగి రెడ్డి, శివ పంతులు, మహేందర్

తిలకించి అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని శుభం భూయాత్ లోకాస్స మస్తా సుఖినో భవంతు సర్వేజనాస్సు ఖినో భవంతు అని పేర్కొన్నారు.

అనంతగిరి ప్రదక్షిణకు విశేష స్పందన

-తరలి వచ్చిన వేలాది భక్తులు..

ప్రదక్షిణలో పాల్గొన్న బిజెపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు

వికారాబాద్ మండలంలోని అనంతగిరి ప్రదక్షణలో భక్తులు

వికారాబాద్,నవంబరు 25, ప్రభాతవార్త: ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి మాణిక్ ప్రభు సంస్థాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే అనంతగిరి ప్రదక్షిణకు విశేషమైన స్పందన వచ్చింది. వేలాదిగా భక్తులు స్వచ్ఛందంగా తరలివచ్చి స్వామివారి నామాలు పటిస్తూ అడుగుఅడుగు కలుపుతూ ముందుకుగా సాగారు. దారి పొడుగునా గిరిప్రదక్షిణలో పాల్గొన్న వారికి ఆయా గ్రామాల ప్రజలు స్వాగతం పలుకుతూ తోచిన విధంగా అల్పాహారం, తదితర సౌకర్యాలు కల్పించారు. మాణిక్ ప్రభు సంస్థాన్ బాల మార్తాండ మహరాజ్, అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు, హిందూ జనశక్తి నాయకులతో గిరి ప్రదక్షిణ సోమవారం ఉదయం 5 గంటలకు రాజీవ్‌నగర్‌లోని భవానీ మాత ఆలయం నుండి ప్రారంభమైంది. గిరి ప్రదక్షిణ మేకల గండి నుండి శుభం ఫంక్షన్‌హాలు, గోదుమగూడా మీదుగా జైదు పల్లి, కేరెల్లి సత్యసాయి కేంద్రం వరకు చేరుకుంది. అక్కడి నుండి భక్తుల భజనల మధ్య బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి యాత్ర చేరుకుంది. భక్తులు స్వామి వారి ఆలయంలో సామూహిక భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం బండ బావి హ నుమాన్ ఆలయం మీదుగా అనంతపద్మనాభ స్వామి ఆలయం చేరుకోవడంతో యాత్ర ముగిసింది. ఈగిరి ప్రదక్షిణ యాత్రకు ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళ పల్లి రమేష్ కుమార్, బీజేపీ నియోజకవర్గకో ఆర్డినేటర్ వడ్ల నందు, సీనియర్ న్యాయవాది గోపాల్‌రెడ్డిలు హాజరు అయ్యారు. హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, హిందూ జనశక్తి రంగారెడ్డి జిల్లా లీగల్ సెల్ కన్వినర్ మాధవరెడ్డి, అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు అమ్రాది నర్సింలు, కొత్తగడి అంజిరెడ్డి, శ్రీదర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, గిడిగే శివరాజ్ యాదగిరి, మోహన్ రెడ్డి, విజయ లక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

చివరి గింజవరకు ధాన్యాన్ని కొంటాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,
మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

కడ్తాల్, నవంబరు 25, ప్రభాత వార్త: వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకు వరిధాన్య కొనుగోలుకేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ యాటగీతా, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్‌విండో చైర్మన్ గంపవెంకటేష్ గుప్తాలతోకలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ధాన్యంతూకం వేసిన మూడురోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2330, కాగా రెండో రకానికి రూ. 2300లుగా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి ధాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుందని ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ జమ అవుతుందని ఎమ్మెల్యేగుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంపవెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగల్ విండోల ద్వారా వరిధాన్యాన్ని

వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా, గంప వెంకటేష్ గుప్తా తదితరులు

కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటివారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్స్ నరేష్ నాయక్, వసుపుల శ్రీశైలం, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకయ్య, చేగురి వెంకటేష్, అగ్రికల్చర్ అధికారి శ్రీలత, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమం ప్రారంభం

కడ్తాల్ నవంబరు 25, ప్రభాత వార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నవంబర్ 19వ తేది నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో కళాకారులతో కలిసి ప్రారంభించిన యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగాకళాకారులందరూ ఆటపాటల రూపంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే తమ మెదటి ప్రాధాన్యమని అన్నారు. అరు గ్యారంటీలో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డు ఉన్న వారికి 10లక్షల ఆరోగ్య భీమా పథకం, వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లు నియామక పత్రాలు, స్వయం సహాయక సంఘాలకు నిధులు, ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, మహిళ మండల సమాఖ్య కు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రం మరియు రైతులకు రెండు లక్షలరైతు రుణమాఫీ మరియు త్వరలోనే రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే విధంగా స్కిల్ యూనివర్సిటీ, రీజినల్ రింగ్ రోడ్ మరియు ఫ్యూచర్ ఫోర్త్ సిటీ వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అభినందనలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రజా పాలనలో ప్రజలందరూ బ్రహ్మ రథం పడుతున్నారని, రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే తమ మెదటి ప్రాధాన్యమని తెలిపారు. కార్యక్రమంలో కళాకారుల బృందం టీమ్ లీడర్ యాదయ్య, మోహన్, రాజు, అపూర్వ, యాదమ్మ యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా క్యామ రాజేష్,టౌన్అధ్యక్షులు భాను కిరణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాఘవేందర్, బ్రహ్మచారి, జంగయ్య,బిక్షపతి, నరసింహ, శ్రీనివాస్, శివలింగం, శ్రీకాంత్, వెంకటమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్..

షాద్‌నగర్ రూరల్, నవంబరు 25, ప్రభాత వార్త : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఫరూక్ నగర్ మండల ఎలికట్ట గ్రామంలో నిర్వాహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సోమవారం షాద్ నగర్ వ్యవవసాయ మార్కెట్ యార్డు కు మార్చడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ వెల్లడించారు.సందర్భంగా వ్యవసాయమార్కెట్ యార్డు నందు నిర్వహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, రఘునందన్‌లు సందర్శించి రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉండటంవలన ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలి అని రైతులకి సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకొని సన్న వడ్లకి క్వింటాలుకు ప్రభుత్వం ఇచ్చే 500రూ.బోనస్‌ను సద్వినియోగం చేసుకోగలరని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ తేజ్ కుమార్, ప్యాక్స్ ఇంచార్జి అన్వర్ పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలి

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీమ్‌భరత్

చేవెళ్ళ, నవంబరు 25, ప్రభాతవార్త : చేవెళ్ల పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన భోజనంను అందించాలి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్‌భరత్ సూచించారు. సోమవారం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన మిర్జాగూడ గ్రామానికి చేందిన మల్లేష్, కమ్మెట గ్రామానికి చేందిన కుమార్‌లు ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను ముఖ్య అతిథిగా చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి బీమ్‌భరత్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్లకాంగ్రేస్ పార్టీ ఇంచార్జి బీమ్‌భరత్ రెస్టారెంట్‌ను పరిశుభ్రంగా ఉంచాలని,కల్తీ లేని భోజనంను తయారు చేయాలన్నారు. జాతీయ రహదారిలో రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం మంచిదని, ప్రయాణికులకు సకాలంలో బోజనంను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మద్దెల శ్రీనివాస్, ప్రసాద్, బిజెపి సీనియర్ నాయులు మల్గారి వైభవ్‌రెడ్డి, మండలకార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, యువ మెర్చా ఉపాధ్యక్షుడు అభిలాష్‌బాబు, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీతంరెడ్డిలు ఉన్నారు.

వ్యవసాయేతర భూమికి అనుమతి పొందిన సినీనటుడు ఆలీ

దృవీకరణ పత్రాన్ని తీసుకుంటున్న నటుడు ఆలీ

నవాబుపేట నవంబరు 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎక్‌మామిడి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్లు 340,341,344,345 లలో ప్రముఖ సినీనటుడు ఆలీకి 5.22 ఎకరాల పట్టాభూమి ఉంది. ఈ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలని ఆయన కొన్నాళ్ళ క్రితం వికారాబాద్ ఆర్డీవోకు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ధరఖాస్తును పరిశీలించి వ్యవసాయభూమిని వ్యవసాయేతర భూమిగా అధికారులు బదలాయించారు. సోమవారం అందుకు సంబధించిన దృవీకరణ పత్రాన్ని తహశీల్దార్ జయరాంనటుడు ఆలీకి తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఇదిలా ఉండగా ఈ భూమిలో తంబంధిత గ్రామపంచాయతీ అనుమతిలేకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఎక్‌మామిడి గ్రామ కార్యదర్శి శోభరాణి నోటీసులు జారీ చేశారు. విధిగా అనుమతులు పొందాలని అధికారులు సూచించారు.

సిపిఎస్ రద్దు చేయాలి

మాట్లాడుతున్న పిఆర్టీయు నాయకులు

చిన్నశంకరంపేట, నవంబరు 25, ప్రభాతవార్త: ఉపాధ్యాయ సంఘాల కోరిక మేరకు కాలయాపన చేయకుండా సిపిఎస్ రద్దు చేయాలని పీఆర్టీయు మెదక్ జిల్లా అధ్యక్షుడు మెతుకు పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆదర్శ పాఠశాల వద్ద వారు మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన ఉమ్మడి సర్వీసు రూల్స్ తీసుకురావాలన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని, మోడల్ స్కూల్ లో అన్ని రకాల గురుకులాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి 010 పద్దు కింద జీతాలు ఇప్పిస్తూ కేర్‌టేకర్‌లను నియమించాలని, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, హెల్త్ కార్డులు ఇప్పించాలని, ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో ట్రాన్స్ఫర్స్ చేయించడం, ప్రతినెల ప్రమోషన్స్ ఇప్పించడం మరియు మిగతా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడం వంటి సమస్యలపై పిఆర్టియు పోరాడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట్ మండల విద్యాధికారి ఎం.పుష్ప వేణి, ఉపాధ్యాయులు పురుషోత్తం, లక్ష్మణ చారి, సురేష్, శిరీష, శైలజ, సిఆర్పిలు ప్రతాప్, సందీప్‌లు పాల్గొన్నారు.

అనుమతి లేని అంతస్తుల కూల్చివేత

పటాన్‌చెరు, నవంబరు 25, ప్రభాతవార్త: అనుమతులకు మించి

ఇంద్రేశంలో అనుమతి లేని అంతస్తుల కూల్చివేస్తున్న దృశ్యం

నిర్మాణాలు చేపడితే కఠినచర్యలు తప్పవని పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాష్ అన్నారు. ఇంద్రేశం గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ కాలనీలలో అనుమతులకు మించి నిర్మించిన అంతస్తులను సోమవారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి కూల్చివేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుభాష్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులకు మించి చేపట్టిన నిర్మాణదారులకు నోటీసులను జారీ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మరిన్ని కూల్చివేతలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

డంప్‌యార్డును అడ్డుకున్న ఫసల్వాది ప్రజలు



ఫసల్వాదిలో డంప్ యార్డు నిర్మాణాన్ని అడ్డుకుంటున్న ప్రజలు

సంగారెడ్డి, నవంబరు 25, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఫసల్వాది గ్రామంలో కొత్తగా మరో డంప్ యార్డు ఏర్పాటును గ్రామస్థులు సోమవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గతంలో ఉన్న డంప్ యార్డుతో గ్రామస్థులంతా అనారోగ్యానికి గురవుతున్నామని గుర్తు చేశారు. గ్రామంలో కొత్తగా డంప్ యార్డును ఏర్పాటు చేయవద్దని పార్టీలకు అతీతంగా ప్రజలు, నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, గ్రామస్థుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామంలో డంప్‌యార్డును ఏర్పాటు చేయవద్దని పట్నం మాణిక్యం గ్రామస్థులతో కలిసి వినతి పత్రం అందచేశారు.

గుడి నిర్మాణానికి విరాళం అందించిన మాజీ సర్పంచి

వెల్దుర్తి, నవంబరు 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని మంగళపర్తి గ్రామంలో సేవాలాల్ జగజాంబ గుడి నిర్మాణానికి ఆ గ్రామ మాజీ సర్పంచి రామకృష్ణ 50 వేల రూపాయల విరాళం అందజేశారని సేవాలాల్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన రామకృష్ణను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సేవాలాల్ జగదాంబ ఆశీస్సులతో చల్లగా ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్‌ను ఆరువేలకు పెంచాలి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి

షాద్‌నగర్, నవంబరు 25 (ప్రభాతవార్త) : వికలాంగులకు పెన్షన్ డబ్బులు పెంచాలని, అదేవిధంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార



గుమ్మడి వెన్నెలను సన్మానిస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

తెలంగాణ సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెలకు సత్కారం

దుబ్బాక, నవంబరు 25, ప్రభాతవార్త : ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్‌గా ప్రమాణ స్వీకరం చేసిన డాక్టర్ గుమ్మడి వెన్నెలను దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సోమవారం హైదారాబాద్‌లో కలిసి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చెరుకు విజయ్‌రెడ్డి (అమర్), సోలిపేట ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు



పదోన్నతి పొందిన సతీష్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ పాలకవర్గం

సిద్దిపేట రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త: సిద్దిపేట పట్టణ మున్సిపల్ సర్వసభ్య సమావేశం సోమవారం చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెండాలో పొందుపర్చిన 15 అంశాలను సభ్యులు ఆమోదించారు. వివిధ వార్డులకు చెందిన పలువురు కౌన్సిలర్లు తమ తమ వార్డులకు చెందిన పలు సమస్యలను సభ దృష్టికి తీసుకరాగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చైర్మన్ మంజుల రాజనర్సు తెలిపారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు. అనంతరం శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నా సతీష్ మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందడంతో పాలక వర్గం శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, కమిషనర్ అశిత్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, గుండ్ల యోగి, నాయకం లక్ష్మణ్, కాటం శోభరఘురామ్, గ్యాదరి రవి, నాగరాజురెడ్డి, సాయన్నగారి సుందర్, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కొమురవెల్లి, నవంబరు 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన 1999-2000 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరూ అప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహులు, అనంద్, నాగభూషణం, నరసయ్య, జనార్ధన్, వేణుగోపాల్, పూర్వ విద్యార్థులు ఏర్పుల యాదగిరి, ఎండి.ఇమ్రాన్, బూర్గోజు స్వరూప. కాయిత రజిత, షాదుల్, ఏనుగుల శ్రీనివాస్, అలేరు రమేష్, కిరణ్‌కుమార్, ఏర్పుల కృష్ణ, మెరుగు రవి, రాచకొండ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్‌ఫెయిర్

విద్యార్థులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్ టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త : పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు బుర్ర రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 180 రకాలకుపైగా ప్రాజెక్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న హాజరై విద్యార్థులు నిర్వహించిన ప్రాజెక్టును పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం మంచి విషయమని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలకి సైంటిఫిక్ మెథడ్ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పున్న లావణ్య సది, పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్‌తో పాటు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, నవంబరు 25ప్రభాతవార్త: నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దైవ చింతన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపనచేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

మహనీయులకు నిలయం 'గజ్వేల్'

-సుభాష్‌చంద్రబోస్ విగ్రహావిష్కరణ... స్వతంత్ర, తెలంగాణ పోరాట యోధుల విగ్రహాల ఏర్పాటు

గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త): భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చిన సమర యోధులు, రజాకార్లతో పోట్లాడి అసువులుబాసిన పోరాటయోధులు, తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో పోరాటం చేసి అసువులుబాసిన పోరాట యోధుల విగ్రహాలకు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నిలయంగా మారింది. పది సంవత్సరాల నుండి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 20 మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పట్టణం సుందరీకరణలో భాగంగా ప్రజ్ఞాపూర్ రోడ్డు నుండి ఇందిరా పార్కు చౌరస్తా వరకు, అక్కడి నుండి కోటమైసమ్మ వరకు, అలాగే పట్టణంలోని ప్రధాన రోడ్ల డివైడర్ల పై విగ్రహాలను ఏర్పాటు చేశారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కొత్త శోభను సంతరించుకుంది. విగ్రహాల కూడలి వద్ద జనసమూహంతో కళకళలాడుతుంది. గజ్వేల్ పట్టణంలో సుమారు 22 మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రోడ్డులోని సంతోష్ థియేటర్ వద్ద సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించగా అనంతరం కోర్టు సమీపంలో లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం మహనీయులకు నిలయంగా మారిందని, సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని ఆయన సేవలను కొనియాడారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గజ్వేల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కనీవినీ ఎరుగని రీతిలో గజ్వేల్ నియోజకవర్గంకు దేశంలోనే ఒక గుర్తింపు ఉందన్నారు. త్వరలో లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, సుంకరి బాల్‌కుమార్, గంగిశెట్టి రవీందర్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మిన్నకంటి ప్రసాద్, ఉప్పల మధుసూదన్, దేవులపల్లి మనోహర్‌యాదవ్, ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ, మర్కంటి కనకయ్య, సుభాష్‌చంద్రబోస్, పంబాల శివకుమార్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెరువులో చేప పిల్లలను వదులుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి

మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి సహకరిస్తాం

-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, నవంబరు 25 ప్రభాతవార్త: మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 1 లక్షా 50 వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం అందిస్తోందని తెలిపారు. ఈ సదవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు మత్స్య సహకార సొసైటీల్లో సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలతో మత్స్య సంపద అభివృద్ధి చెందడంతో పాటు మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, నర్సింగ్‌రావు, ఏడీ సంగారెడ్డి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొల్లూరి యాదగిరి, సీనియర్ నాయకులు గజ్జల కృష్ణ, మన్నె రవీందర్, ఏర్రోళ్ల సీతయ్య, రత్నాల యాదయ్య, రత్నాల దశరథ్, గజ్జల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఎఇ

కొల్చారం, నవంబరు 25 ప్రభాతవార్త: మండలంలో నేడు (మంగళవారం) మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ అహమ్మద్ అలీ తెలిపారు. సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ అహమ్మద్ అలీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం 132/33 కేవీ కౌడిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా కొల్చారం మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినియోదారులు, రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఏఈ అహమ్మద్ అలీ కోరారు.

గుమ్మడిదల వరకు బస్సులను పొడిగించండి

గుమ్మడిదల, నవంబరు 25 ప్రభాతవార్త: మండల కేంద్రం వరకు ఆర్టీసీ బస్సులను పొడిగించాలని కోరుతూ జీడిమెట్ల డిపో మేనేజర్‌కు బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సోమవారం వినతి పత్రం అందజేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, విద్యార్థులు బస్సులలో ప్రయాణిస్తుంటారు. అయితే ఇక్కడి నుండి రోజు వారీగా కేవలం కొద్దిపాటి సంఖ్యలోనే ఆర్టీసీబస్సులు నడుస్తున్నాయి. కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సరైన బస్సులులేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని బస్సులలో మెట్లపై నిలబడి విద్యార్థులు ప్రయాణించాల్సి వస్తుంది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి జీడిమెట్ల డిపో మేనేజర్‌కు బస్సులను గుమ్మడిదల మండల కేంద్రం వరకు పొడిగించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని బొంతపల్లి వరకు వస్తున్న ఆర్టీసీ ఆర్డినరీ బస్సులను గుమ్మడిదలవరకు పొడిగించాలని కోరారు. దీనిపై సానుకూలం గా స్పందించిన డిపో మేనేజర్ త్వరలో బస్సులను పొడిగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆకుల సత్యనారాయణ, వాసుదేవరెడ్డి, బుచ్చగారి చంద్రారెడ్డి, సూర్యనారాయణ, నల్తూరు యాదగిరి, బక్క సత్యనారాయణ, ఉదయ్‌సాగర్ పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి



బోరు త్రవ్వకం పనులను ప్రారంభిస్తున్న గోవర్ధన్‌రెడ్డి

సొంత నిధులతో బోరు వేయించిన గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, నవంబరు 25 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి మహా దీక్షలో భాగంగా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామ పరిధిలోని శివాలయంలో ఉంటున్న స్వాముల విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సొంత నిధులతో సోమవారం బోరు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన బోరు తవ్వకం పనులను ప్రారంభించారు. అనంతరం గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అయ్యప్పస్వామి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల రాజు, మల్లేష్ గౌడ్, నక్క వెంకటేష్‌గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, విప్ప శ్రీనివాస్‌రెడ్డి, ఖ్యాతం బాల్‌రెడ్డి, ముద్రికచారి, భార్గవ్ చారి, గుంటగల వెంకటేష్, పోచయ్య కుమ్మరి వెంకటేష్, వాసుదేవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, కరుణాకర్‌గౌడ్, నల్తూరి యాదగిరి, అయ్యప్ప స్వాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుండం జాతర ఉత్సవాలు ప్రారంభం

సదాశివపేట, నవంబరు 25 ప్రభాతవార్త: గుండం జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సదాశివపేటలోని మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి ఆలయం గుండం జాతర ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవకృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ పెద్దలు కులకర్ణి నరసింహారావు కోరారు. ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి వార్ల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కులకర్ణి నరసింహారావు గృహం నుండి మొదలై గాంధీ చౌక్ మీదుగా సిద్దాపూర్ గౌనిగుండా గుండం బావి వరకు కొలాటాలతో భజన భక్తబృందం వారిచే భజనలు నిర్వహించుకుంటూ విగ్రహాలను తీసుకెళ్లారు. లఘు న్యాసక పూర్వక రుద్రాభిషేకం 11 గంటలకు, అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ, 9 గంటల నుండి తెల్లవార్లు సదాశివపేట భజన భక్త బృందం వారిచే కార్యక్రమాలు నిర్వహించారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగలకు న్యాయం చేయాలి

వెల్దుర్తి, నవంబరు 25 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగ కులస్థులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చురుకు మహిపాల్ ఆధ్వర్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చేపడతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని, ప్రస్తుతం దాని ఊసే ఎత్తడం లేదని, ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఎమ్మార్పీఎస్ వెల్దుర్తి మండల కమిటీ ఎన్నిక..

మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చురుకు మహిపాల్ మాదిగ, ఉపాధ్యక్షులుగా రమేష్‌మాదిగ, ప్రదీప్‌మాదిగ, అధికార ప్రతినిధిగా నాగరాజుమాదిగ, కార్యదర్శిగా ప్రభాకర్, ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎల్లం, సుధాకర్‌లతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. మండల కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి మాదిగ, నాయకులు కొమ్ము శేఖులు, మండల నాయకులు జాజర్ల కృష్ణ మాదిగలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చేపపిల్లల పంపిణీలో ముదిరాజ్‌లకు అన్యాయం

చిన్నకోడూరు, నవంబరు 25, ప్రభాతవార్త : ముదిరాజ్ మత్స్యకారుల భవిష్యత్‌ను చిన్నాభిన్నం చేయడానికి రేవంత్‌రెడ్డి సర్కారు తీవ్ర కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని రంగనాయకసాగర్ వద్ద సోమవారం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఇట్టబోయిన శ్రీనివాస్, కీసర పాపయ్య, మేడికాయల వెంకటేశంతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ముదిరాజ్‌లపై గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి ఉచిత చేప పిల్లల పంపిణీలో మాత్రంన అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వం సగానికి పైగా కోత విధిస్తే అరకొరగా పంపిణీ చేస్తున్న చేప పిల్లల్లో చీకటి కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయని అందుకు నిదర్శనం రాత్రిపూట దొంగ చాటున అన్నపూర్ణ రిజర్వాయర్‌లో లక్షలపైన చేప పిల్లలు పోయాల్సి ఉండగా కేవలం లక్షకుపైగా చేప పిల్లలను వదిలి అధికారులు, కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ సర్కారు హయాంలో ముదిరాజ్‌కు నూతన సొసైటీలు ఏర్పాటు చేసి వంద శాతం సబ్సిడీపై ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు గౌర వేని సుమన్, రాగుల రాజు, కొత్త శంకర్, పడిగే లింగం, పెడతనపల్లి నాగరాజు, కొత్త బాలరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

రాంచంద్రారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న హరీష్‌రావు

రాంచంద్రారెడ్డి భౌతికకాయానికి ఘన నివాళులు

కొండపాక, నవంబర్ 25, ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే దొమ్మాట రాంచంద్రారెడ్డి బౌతికకాయానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే మృతి చెందినవార్తను తెలుసుకున్న హరీష్‌రావు కొండపాకలోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి పూలమాలలు వేసి, మృతుని ఇద్దరు కూతుళ్లను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్‌కు రాంచంద్రారెడ్డి అత్యంత సన్నిహితుడన్నారు. ఆయన వెంట ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిటీసిల ఫోరం మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, జాగృతి రాష్ట్ర మాజీ కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైతు బందు సమితి మాజీ కన్వీనర్ ర్యాగల దుర్గయ్య, నూనె కుమార్, మాజీ ఎంపిపి కనకయ్య, కోడేల మల్లేశం, మహిపాల్‌రెడ్డి, ఎమల్ల రాజిరెడ్డి, భానుచందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సిద్దిపేట రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త : చిన్నకోడూరు మండలం గోనెపల్లి గ్రామానికి చెందిన ప్రిన్సిపల్స్ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కూర రవీందర్‌రెడ్డి మృతి చెందడంతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు బాధిత కుటుంబీకులను సోమవారం పరామర్శించారు. అనంతరం రవీందర్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అలాగే చిన్నకోడూరు మండల పరిధిలోని రైతు బంధు గ్రామ మాజీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. సిద్దిపేట పట్టణ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ నాయిని చంద్రం తల్లి మృతి చెందగా మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఉద్యమకారుడు, పార్టీ సీనియర్ నాయకులు సాకి గాంధీ తండ్రి అశయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే

మిరుదొడ్డి, నవంబరు 25, ప్రభాతవార్త : ఉద్యమ నాయకుడు మాజీ గ్రామ అధ్యక్షుడు ప్రభాకచారి కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, తుమ్మల బాలరాజు, వైస్ఎంపిపి పోలీసు రాజు, తోట కమలాకర్ రెడ్డి, హైమద్, నంట బాపురెడ్డి, ప్రసాద్, రాజయ్య తదితరులు ఉన్నారు.

తేనెటీగల దాడిలో గాయపడిన బాధితుడి పరామర్శ...

మిరుదొడ్డి, నవంబరు 25, ప్రభాతవార్త : అధైర్యపడొద్దు అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల తేనెటీగల దాడిలో గాయాలైన అక్టర్‌పేట-భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి బాలమల్లేశంగౌడ్‌ను సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన షకీర్‌పాషా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట పార్టీ నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, జీడిపల్లి రవి, లింగాల వెంకటరెడ్డి, తోట కమలాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, తుమ్మల బాలరాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, నవంబరు 25 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన నరిగె సత్తయ్య వారం రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిసిసెల్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల కనకయ్యముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం అంద జేశారు. ఆయన వెంట నరిగె కరుణాకర్, కనకయ్య, మల్లేశం, మహేష్ ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన ఎస్ఐ

కొండపాక, నవంబరు 25, ప్రభాతవార్త : మంగోల్ గ్రామానికి చెందిన ఎండి అఫ్సర్ సెల్‌ఫోన్ ఎక్కడోపడిపోగా వెంటనే కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని కుకునూరుపల్లి ఎస్సై పి.శ్రీనివాస్ తెలిపారు. ఈసిఐఆర్ సహాయంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అడ్రస్ తెలుసుకొని అఫ్సర్‌కు అప్పగించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

బెజుగామలో సన్నవడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

-కాంగ్రెస్ నాయకుడు చిట్కుల శివారెడ్డి

గజ్వేల్ టౌన్, నవంబరు 25 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో సన్న వ

హత్నూరలో జన విజ్ఞాన వేదిక చెకుముకి

చెకుముకి పోటీలలో పాల్గొన్న విధ్యార్థులు

హత్నూర నవంబరు 25,ప్రభాతవార్త: జన విజ్ఞాన వేదిక విద్యార్థులలో మూఢనమ్మకాలను పారదోలి శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసేందుకు తోడ్పడుతుంది. అందులో భాగంగా ఈరోజు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబురాలు 2024లో భాగంగా సోమవారం, హత్నూరలో టాలెంట్ టెస్ట్ మండల్‌స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ టెస్ట్‌లో మండలానికి చెందిన ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దాదాపుగా 85మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలు తెలుగుమీడియం విభాగంలో జెడ్‌పిహెచ్‌ఎస్ కొన్యాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో జెడ్పిహెచ్‌ఎస్ సిరిపురం విద్యార్థులు అత్యధిక మార్కులతో జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 28న సంగారెడ్డిలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు. టెస్ట్‌లో పాల్గొన్న విజేతలకు బహుమానాలు అందజేశారు. కార్యక్రమంలో ఎండి గౌసుద్దీన్, నరేందర్, పంచాయతీ సెక్రెటరీ శ్రీసుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి నూతన భవనం

జోగిపేట, నవంబరు 25, ప్రభాతవార్త: జోగిపేట మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణం నిమిత్తం సోమవారం భూమిపూజ చేశారు. మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు డాకూరి శంకర్, సురేందర్‌గౌడ్, రంగ సురేష్‌గుప్త, కొరబోయిన నాని, చిట్టిబాబు, హరిక్రిష్ణగౌడ్, దుర్గేష్, మున్సిపల్ కమిషనర్ తిరుపతిల సమక్షంలో శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. భవన నిర్మాణానికి రూ.6కోట్ల రూపాయలు మంత్రి దామోదర్ రాజనర్సింహ మంజూరు చేశారు. రెవెన్యూ గెస్ట్‌హౌజ్‌ను కూలగొట్టి, అక్కడ కొత్తగా మున్సిపల్ భవననిర్మాణం చేస్తున్నారు.

మనూర్ ఎస్ఐగా శంకరయ్య

మనూర్, నవంబరు 25, ప్రభాతవార్త: మనూర్ పోలీసు ఠాణా ఎస్ఐగా ఎన్.శంకరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన కోటేశ్వరరావు పటాన్‌చెరు పోలీసుఠాణాకు బదిలీపై వెళ్లగా సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసుఠాణా నుంచి మనూర్‌కు శంకరయ్యను బదిలీ చేయడంతో సోమవారం శంకరయ్య పోలీసుఠాణాకు చేరుకుని ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

మధుమేహంపై అవగాహన

జోగిపేట, నవంబరు 25, ప్రభాతవార్త: మధుమేహ వ్యాధిపై లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందోలులోని బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రశాంత్ రెడ్డి మధుమేహ వ్యాధి లక్షణాలు, నివారణకు పాటించవలసిన జాగ్రతలను విద్యార్థులకు వివరించారు. శారీరక శ్రమ తగినంత లేకపోతే మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువని ఆయన సూచించారు. ప్రతిరోజు నడక, యోగా చేయాలన్నారు. ఫైబర్ ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా కార్యదర్శులు రాంబాబు, డాక్టర్ అనంతరెడ్డి, జోన్ చైర్మన్ రామక్రిష్ణ, జోగిపేట అధ్యక్షులు అల్లె శ్రీకాంత్, కోశాధికారి జి.సంతోష్, సభ్యులు ఎం.రాజు, పి.సంతోష్‌లు తదితరులు పాల్గొన్నారు.

కెజిబివిని తనిఖీ చేసిన తహసీల్దార్

కస్తూర్బాగాంధీ పాఠశాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ అబ్దుల్ మొఘని

మనూర్, నవంబరు 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని పుల్‌కుర్తి గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సోమవారం ఇంచార్జి తహసీల్దార్ అబ్దుల్ మొఘని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల పరిసరాలను, తరగతి, వంటగదులను ఇంచార్జి తహసీల్దార్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాతీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యను అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఇంచార్జి తహసీల్దార్ సహపంక్తి భోజనంచేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామచందర్, జూనియర్ అసిస్టెంట్ ఖాజామొద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల ప్రారంభోత్సవం

న్యాల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త: ఈ నెల 26వ తారీఖున మండలంలోని ప్రతి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధిగా ఒకటి, రెండు పనులను ప్రారంభించాలని ఎంపిడిఓ కవలాస్ రాజశేఖర్, ఉపాధి హామీ ఎపిఓ రంగారావులు పంచాయతీ అధికారులకు సూచించారు. ఉపాధి పనుల ప్రారంభోత్సవానికి గ్రామంలోని ఉపాధి కూలీలను, గ్రామ ప్రత్యేక అధికారి పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ఉపాధిహామీలో అధికంగా పనులు చేసిన కూలీ, నర్సరీని సక్రమంగా నిర్వహిస్తున్న వనసేవకుడిని, మల్టీపర్పస్ సిబ్బందిలో అంకితభావంతో సేవలు అందిస్తున్న కార్మికుడిని సన్మానించాలని సూచించారు. గ్రామంలో నిర్వహించే కార్యక్రమాల పట్ల అశ్రద్ధ వహించిన పంచాయతీ కార్మికులపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

కేతకి ఆలయంలో మాజీ డిజిపి పూజలు

కేతకి ఆలయాన్ని దర్శించుకుంటున్న మాజీ డిజిపి దినేష్‌రెడ్డి

ఝరాసంగం, నవంబరు 25, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలో దక్షిణ కాశీగా నిత్యం భక్తులతో పూజలు అందుకుంటున్న పార్వతీ దేవి సమేత శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని మాజీ డిజిపి దినేష్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న దినేష్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని జలలింగానికి, ఆలయ గర్భగుడిలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా డిజిపి కుటుంబ సభ్యులు అభిషేకం, అన్నపూజ లాంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డిజిపి కుటుంబ సభ్యులను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, స్ఐ టి నరేష్, ఆలయ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

-కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి
-4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించాలి
-సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు

చౌటకూరు, నవంబరు 25, ప్రభాతవార్త: సంఘటిత శక్తితోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు పిలుపునిచ్చారు. మండలంలోని శివంపేట చార్మినార్ బీరు పరిశ్రమలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు-కార్మికులపై ప్రభావం అనే అంశంపై పరిశ్రమ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సెమినార్‌కు చుక్కా రాములు ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికవర్గం ఐక్యంగా ఉండాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న 4 లేబర్‌కోడ్‌లను ఉపసంహరించి, కనీసవేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గించి సమానపనికి సమాన వేతన విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం కార్మికులపై ఉందన్నారు.

జనవరి 25 నుంచి సిపిఎం మహాసభలు...

రానున్న జనవరి 25వ తారీఖు నుంచి 28వ తేదీ వరకు సిపిఎం మహాసభలను సంగారెడ్డిలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు పేర్కొన్నారు. కార్మికులు, కర్షకులు సంఘటితమై మహాసభలకు పెద్ద ఎత్తున తరలి రావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, సిబిఎల్ పరిశ్రమ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నరావు, కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి కోడూరి సురేష్, యూనియన్ నాయకులు ఏర్పుల నాగభూషణం, పుర్ర మల్లారెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సికెఆర్ పి-2: సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు

చెకుముకి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



చెకుముకి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల దృశ్యం

సిర్గాపూర్, నవంబరు 25, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక పక్షాన నిర్వహించిన చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షల్లో మండల స్థాయి నుంచి జిల్లాకు ఆంగ్లమాధ్యమంలో వి.ప్రేమ్‌దాస్ (సిర్గాపూర్, జడ్పిహెచ్‌ఎస్), బి.కుమార్ సింగ్ (టిఎస్‌డబ్లుఆర్‌ఎస్, నల్లవాగు), యం.శృతి (టిటిడబ్లుఆర్‌ఎస్, సిర్గాపూర్), తెలుగుమాధ్యమం నుంచి ఎన్.వైష్ణవి (సిర్గాపూర్, జడ్పిహెచ్‌ఎస్), యండి.రియాజ్ (వాసర్, జడ్పిహెచ్‌ఎస్), భూమిక (కెజిబివి, సిర్గాపూర్)లు ఎంపికయ్యారని మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ తెలిపారు. జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించి ధృవపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కె.వరప్రకాశ్, గురునాథ్, బి.విఠల్, వెంకట్ రాథోడ్, రాములు, ఎల్.శ్వేత, ఎ.నవనీత, ఎల్.గీత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపనలు

పుల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త: ఈ నెల 26వ తారీఖున మండల పరిధిలోని కోడూర్ చౌరస్తా నుంచి కొండారెడ్డిపల్లి చౌరస్తా (వయా బొమ్మారెడ్డిగూడెం) వరకు 4.69కోట్ల రూపాయలతో ఉదయం ఉదయం 11.45 గంటలకు, డాకూర్ పిడబ్ల్యుడి రోడ్డు నుంచి పోతిరెడ్డి చౌరస్తా (వయా మాసాంపల్లి) వరకు 2.38కోట్ల రూపాయలతో 11 గంటలకు, మధ్యాహ్నం 12.45 గంటలకు రోళ్లపహాడ్ గేట్ నుంచి రోళ్లపహాడ్ గ్రామం వరకు 1.40 కోట్ల రూపాయలతో చేపట్టే రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా శంకుస్థాపనలు చేయనున్నట్లు అధికార వర్గాలు, మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

అంతర్గంలో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం

రుక్మిణీ పాండురంగస్వామికి కళ్యాణోత్సవం జరుపుతున్న దృశ్యం

సిర్గాపూర్, నవంబరు 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని అంతర్గంలో రుక్మిణి సమేత పాండురంగ స్వామి కళ్యాణోత్సవం సోమవారం గజేంద్ర ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి కరన్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆశ్రమంలో ప్రతి సంవత్సరం లాగే ఈ మరు కూడా కళ్యాణోత్సవం కనుల పండువగా కొనసాగింది. సాంప్రదాయ పద్ధతిలో మంగళాష్టకాలను ఆలపిస్తూ, జీలకర్ర బెల్లం వధువరులకు సమర్పించి కళ్యాణోత్సవం నేత్ర పర్వంగా నిర్వహించారు. రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి మహిళా భక్తులు తమ పిల్లాపాపలతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివాహాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఆనంద్ మహారాజ్, అవధూత్ మహారాజ్, జ్ఞానేశ్వర్ మహారాజ్, శ్రీకరణ్ గజేంద్ర మహారాజ్, భక్త మండలి కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మంచి భోజనం

చిన్నశంకరంపేట, నవంబరు 25, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన మంచి బోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి పుష్పవేణి సూచించారు. సోమవారం చిన్నశంకరంపేటలోని ఆదర్శ పాఠశాల, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమీక్షాసమావేశంలో ఆమె పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఎప్పుడూ పరిశీలిస్తానని, భోజనం రుచికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులు ప్రారంభం

రామేశ్వరంబండలో అదనపు తరగతి గదులు ప్రారంభిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, నవంబరు 25, ప్రభాతవార్త: పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ గ్రామపంచాయతీ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో పార్కర్ కంపెనీ సహకారంతో మెడ్వాన్ ఎన్జీవోస్ సోమవారం ప్రభుత్వ పాఠశాలలో రెండు అదనపు తరగతులను నిర్మించారు. అదనపు తరగతులను ప్రారంభించడానికి ముఖ్యఅతిథులుగా పార్కర్ హనీఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీరామ్ వెంకట్‌రామన్, మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, పటాన్‌చెరు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, రామేశ్వరంబండ మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి, మాజీ ఎంపిటిసి అంతిరెడ్డిగారి అంతిరెడ్డిలు హాజరై, ప్రారంభించారు. పార్కర్ హనీఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీరామ్ వెంకట్ రామన్, మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డిలు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడానికి తమసంస్థ కృషిచేస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడానికి జిల్లాల్లోని కొన్ని పాఠశాలలను మోడల్‌స్కూల్స్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్‌రెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

అపరిశుభ్రతపై బాధ్యులకు అక్షింతలు

పుల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని ఆయా ప్రభుత్వ వసతి గృహాలు, తరగతి గదులను సోమవారం తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓలు తనిఖీలు నిర్వహించారు. సింగూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, వసతిగృహాలను తహసీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ ఆనందమేరీ, మండల విద్యాధికారి శంకర్‌లు పరిశీలించారు. విద్యార్థులకు అందచేస్తున్న భోజనాన్ని పరిశీలించి, నిల్వ ఉంచిన కూరగాయలు, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టార్‌లను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న అల్పాహారం, భోజనంపై వివరాలను అడిగితెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో వంటగది అపరిశుభ్రంగా ఉండటంతో అధికారులు, సిబ్బందిపై అధికారులు అక్షింతలు చల్లారు. వసతిగృహాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్వాహణ కొరవడి కంపుకొడుతున్నాయంటూ కెజిబివి ప్రత్యేక అధికారి ఇందిరపై, సింగూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆగమయ్యపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థులతో కలిసి అధికారులు సహపంక్తి భోజనం చేశారు.

చరవాణిలు అందచేత

పాపన్నపేట, నవంబరు 25, ప్రభాతవార్త: సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్నా, చోరికి గురైనా పోలీసులకు తక్షణమే ఫిర్యాదుచేస్తే వాటిని కనిపెట్టి బాధితులకు అందచేయడం జరుగుతుందని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇటీవల ముగ్గురు సెల్‌ఫోన్‌లను పోగొట్టుకుని ఫిర్యాదుచేసిన వారికి సిఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీచేసి బాధితులకు సోమవారం అందచేశామన్నారు. ఈ విధంగా ఇప్పటివరకు అనేకమందికి సెల్‌ఫోన్‌లను అందచేశామని తెలిపారు.

ఐఐటి హైదరాబాద్‌లో నికాన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

కార్యక్రమంలో పాల్గొన్న ఐఐటీ హైదరాబాద్, నికాన్ ప్రతినిధులు

సంగారెడ్డిబ్యూరో నవంబరు 25, ప్రభాతవార్త: ఐఐటి హైదరాబాద్ మరియు నికాన్ ఇండియా, భారతదేశంలోని తొలి నికాన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఐఐటీ హైదరాబాద్‌లో సోమవారం ప్రారంభించారు. ఈ సహకారం ఆధునిక సూక్ష్మ చిత్రణ సాంకేతికతలతో పరిశోధకులను సాధికారత కల్పించడానికి దోహదపడుతుందని ఇరు సంస్థల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. దీనిప్రకారం నికాన్ తాజా చిత్రీకరణ సాంకేతికతలు విద్యార్థులకు, పరిశోధకులకు అద్భుతమైన పరిశోధన పరికరాలను అందించనున్నాయి. ఐఐటిలో భారతదేశంలోని మొదటి నికాన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ప్రాయోగిక కార్యక్రమంలో దేశవ్యాప్తంగా శిక్షణార్థులు, సందర్శకులు తదితరులు పాల్గొన్నారు. అధునాతన చిత్రీకరణ సాంకేతికతలతో అందించడం లక్ష్యంగా పనిచేయనున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నికాన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ మాట్లాడుతూ 'హైదరాబాద్‌లోని విస్తృత శాస్త్ర సృష్టికి అత్యాధునిక సూక్ష్మచిత్రణ వ్యవస్థలను పరిచయం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మా తాజా చిత్రీకరణ సాంకేతికతలతో నిర్మించబడిందని, శాస్త్ర పరిశోధనను ముందుకు తీసుకువెళ్లడంతో పాటు, వివిధ శాస్త్ర విభాగాలలో పరిశోధకులు, విద్యార్థుల సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందన్నారు. ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ నికాన్ ఇండియాతో సిఓఇను స్థాపించడం ఆనందంగా ఉందని, ఈ ప్రాజెక్ట్ అన్వేషణాత్మక పరిశోధన, వివిధ అభ్యాస అవకాశాలను ప్రోత్సహించడానికి దోహదపడుతుందని అన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట్ గ్రామానికి చెందిన సాబాబేగం అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స అందుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం 23,500 రూపాయల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు భూపాల్, మాజీ సర్పంచ్ విజయ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు పోచయ్య, శ్రీధర్ పాటిల్, నాయకులు సత్యం, గణపతి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

జహీరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలానికి చెందిన పలువురు అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స అందుకునేందుకు సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బాధ్యులకు 2లక్షల 23వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హమాలి కాలనీకి చెందిన లక్ష్మికి 15వేలు, అల్లీపూర్‌కు చెందిన సల్మాపర్వీన్‌కు 60వేలు, మొగుడంపల్లి మండలం సజ్జారావుపేట్‌కు చెందిన రాథోడ్ అన్నిఆయికి 17వేలు, గోపన్‌పల్లికి చెందిన గీతకు 45వేలు, మన్నాపూర్‌కు చెందిన రాహుల్‌కు 15500 రూపాయలు, రాయిపల్లి తండాకు చెందిన గంగాకు 60వేలు, విట్టునాయక్ తండాకు చెందిన చందుకు 10500 రూపాయల ఎల్ఓసి చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్‌కల్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవరెడ్డి, మున్నూర్ రవీందర్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మన్నాపూర్ మాజీ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాయసముద్రం చెరువులోకి చేపపిల్లలు

చెరువులో చేపపిల్లలను వదులుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, నవంబరు 25, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని కులస్థుల ఉపాధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కొరకు సోమవారం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువులోకి 38000 చేపపిల్లలను కాంగ్రెస్ నాయకులు, మత్స్యకారులు, ఫిషరీ శాఖ అధికారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రశంసించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఈశ్వర్‌కపూర్, నవన్‌గౌడ్, మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, చిగురు శ్రీను, గాంధీ శ్రీను, పీటర్, శామ్యూల్, వినయ్, కావలి నగేష్, కావలి శ్రీరాములు, ఎల్వర్తి మల్లేష్, శాంతమ్మ, రంజీ, శ్రీకాంత్, సామ్రాట్, రాజేష్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాల సింహగర్జన గోడపత్రిక ఆవిష్కరణ

రాయికోడ్, నవంబరు 25, ప్రభాతవార్త: మండల కేంద్రమైన రాయికోడ్‌లో సోమవారం డిసెంబరు 1న సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో నిర్వహించనున్న మాలల సింహగర్జన గోడపత్రికను మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. సింహగర్జన కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుంచి మాలలు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, కులసంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే

సిర్గాపూర్, నవంబరు 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని గోసాయిపల్లి గ్రామానికి చెందిన సుమలత అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మెరుగైన వైద్యచికిత్స అందుకునేందుకు 12000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్, పాఠశాల చైర్మన్ గంగారం, నల్లవాగు మాజీ ఉపసర్పంచ్ నాగభూషణం, నర్సింలు, మల్గొండ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మొక్కల బహుకరణ

పాఠశాలకు చెట్లను బహుకరించిన దృశ్యం

చిన్నశంకరంపేట, నవంబరు 25, ప్రభాతవార్త: మండల పరిధి భూజాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామస్థుడు మహ్మద్ అక్బర్ సోమవారం చెట్లను బహుకరించి, విద్యార్థులచే నాటించారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించేందుకు 24 కొబ్బరి చెట్లను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు ప్రశాంత్, శ్రీనివాస్, రజనీకాంత్, గ్రామస్థులు ప్రభాకర్, యాదగిరి, పాండు, రాములు, శ్రీనివాస్, లియాఖత్, శ్యాములు, శ్రీనివాస్, పోచయ్య, అఖిల్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు చిక్కిన జూదరులు

పోలీసులకు పట్టుబడ్డ జూదరులు

సిర్గాపూర్, నవంబరు 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని నల్లవాగు శివారు అటవీ ప్రాంతంలో చెట్టు కింద జూదం ఆడుతున్న 6గురిని పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వెంకట్ రెడ్డి కథనం ప్రకారం... నల్లవాగు శివారులో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పత్తాలు ఆడుతున్న 6గురిని అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. పేకాట ఆడుతూ పట్టుబడిన మేత్రి శంకర్, బిల్లె నాగభూషణం, బుదేరంపల్లి సాయిలు, గుడిసె మల్లయ్య, మేత్రి సాయిలు, కల్లెముగారి దుర